# సంఖ్యా కాండము 2వ అధ్యాయము

## ఇశ్రాయేలీయులందరు ప్రత్యక్షపు గుడారమున కెదురుగా తమ ధ్వజము నొద్ద దిగవలెను

1 మరియు యెహోవా మోషే అహరోనులకు ఈలాగు సెలవిచ్చెను. 2 ఇశ్రాయేలీయులందరు తమ తమ పితరుల కుటుంబముల
టెక్కెములను పట్టుకొని తమ తమ ధ్వజము నొద్ద దిగవలెను, వారు ప్రత్యక్షపు గుడారమున కెదురుగా దానిచుట్టుదిగవలెను. 3 సూర్యుడు
ఉదయించు తూర్పుదిక్కున యూదా పాళెపు ధ్వజముగలవారు తమ తమ సేవలచొప్పున దిగవలెను. అమ్మీనాదాబు కుమారుడైన
నయస్సోను యూదా కుమారులకు ప్రధానుడు. 4 అతని సేన, అనగా అతని వారిలో లెక్కింపబడిన పురుషులు డెబ్బదినాలుగావేల
ఆరువందలమంది. 5 ఆతని సమీపమున ఇశ్శాఖారు గోత్రికులు దిగవలెను. సూయాను కుమారుడైన నెతనేలు ఇశ్శాఖారు కుమారులకు
ప్రధానుడు. 6 అతని సేన, అనగా అతనివారిలో లెక్కింపబడిన పురుషులు ఏబదినాలుగువేల నాలుగువేల నాలుగువందలమంది.
7 ఆతని సమీపమునజెబూలూను గోత్రికులుండవలెను. హేలోనుకుమారుడైన ఏలీయాబు జెబూలూనీయులకు ప్రధానుడు. 8 అతని
సేన,అనగా అతనివారిలో లెక్కింపబడినవారు ఏబది యేడువేలనాలుగువందలమంది. 9 యూదా పాళెములో లెక్కింపబడినవారందరు
వారి సేవలచొప్పునలక్షయెనుబది యారువేల నాలుగువందలమంది. వారు ముందరసాగి నడవవలెను. 10 రూబేను పాళెపు ధ్వజము
వారి సేవల చొప్పన దక్షిణదిక్కున ఉండవలెను. షె దేయూరు కుమారుడై ఏలీసూరు రూబేను కుమారులకు ప్రధానుడు. 11 అతను
సేన, అనగా అతనివారిలో లెక్కింపబడినవారు నలుబది యారువేల ఐదువందలమంది. 12 అతని సమీపమున షి మ్యోనుగోత్రికులు
దిగవలెను. సూరీ షదాయి కుమారుడైన షెలుమీయేలు షి మ్యోను కుమారులకు ప్రధానుడు. 13 అతని సేన,అనగా అతని వారిలో
లెక్కింపబడినవారు ఏబది తొమ్మిదివేల మూడువందలమంది. 14 అతని సమీపమున గాదుగోత్రముండవలెను. కగేయేలు కుమారుడైన
ఎలీయాసాపు గాదు కుమారులకు ప్రధానుడు 15 అతని సేన, అనగా అతని వారిలో లెక్కింపబడినవారు నలుబది యమిదువేల ఆరు
వందల ఏబదిమంది. 16 రూబేను పాళె ములో లెక్కింపబడిన వారందరు వారి సేనలచొప్పున లక్షయేబది యొక వేయి నాలుగువందల
ఏబదిమంది. వారు రెండవ తెగలో సాగినడవవలెను. 17 ప్రత్యక్షపు గుడారము లేవీయుల పాళెముతోపాళెముల నడుమను సాగి నడవ
వలెను. వారెట్లు దిగుదురో అట్లే తమ తమ ధ్వజములనుబట్టి ప్రతివాడును తన తన వరసలో సాగి నడవవలెను. 18 ఎఫ్రాయిము సేవల
చొప్పున వారి పాళెపు ధ్వజము పడమటి దిక్కున ఉండవలెను. అమీహూదు కుమారుడైన ఎలీషామా ఎఫ్రాయిము కుమారులకు
ప్రధానుడు. 19 అతని సేన, అనగా అతని వారిలో లెక్కింపబడినవారు నలుబదివేల ఐదువందలమంది. 20 అతని సమీపమున
మనష్షే గోత్రముండవలెను. పెదాసూరు కుమారుడైన గమలీయేలు మనష్షే కుమారులలో ప్రధానుడు. 21అతని సేన, అనగా అతనివారిలో
లెక్కింపబడినవారు ముప్పది రెండు వేల రెండువందలమంది. 22 అతని సమీపమున బెన్యామీను గోత్రముండవలెను. గిద్యోనీ
కుమారుడైన అబీదాను బెన్యామీను కుమారులకు ప్రధానుడు. 23 అతని సేన, అనగా అతని వారిలో లెక్కింపబడినవారు ముప్పది
యంబదువేల నాలుగు వందలమంది. 24 ఎఫ్రాయిము పాళెములో లెక్కింపబడిన వారందరు వారి సేనలచొప్పున లక్షయెనిమిదివేల
నూరుమంది. వారు మూడవగుంపులో సాగి నడవవలెను. 25దాను పాళెపుధ్వజము వారి సేనలచొప్పున ఉత్తర దిక్కున ఉండవలెను.
అమీషదాయి కుమారుడైన అహీయెజెరు దాను కుమారులకు ప్రధానుడు. 26 అతని సేన, అనగా అతనివారిలో లెక్కింపబడినవారు
ఆరువదిరెండు వేల ఏడువందలమంది. 27 అతని సమీపమున ఆషేరు గోత్రికులు దిగవలెను. ఒక్రాను కుమారుడైన పగీయేలు ఆషేరు
కుమారులకు ప్రధానుడు. 28 అతని సేన, అనగా అతని వారిలో లెక్కింపబడినవారు నలుబదియొకవేయి ఐదువందలమంది. 29 అతని
సమీపమున నఫ్తాలి గోత్రికులుండవలెను. ఏనాను కుమారుడైన అహీర నఫ్తాలి కుమారులకు ప్రధానుడు. 30 అతని సేన, అనగా అతని
వారిలో లెక్కింపబడినవారు ఏబదిమూడువేల నాలుగువందల మంది. 31 దాను పాళెములో లెక్కింబడినవారందరు లక్షయేబదియేడు
వేల ఆరువందలమంది. వారు తమ ధ్వజముల ప్రకారము కడపటి గుంపులో నడవవలెను. 32 వీరు ఇశ్రాయేలీయులలో తమ తమ
పితరుల కుంటుబముల ప్రకారము లెక్కింపబడినవారు. తమ తమ సేనల చొప్పున తమ తమ పాళెములో లెక్కింపబడినవారందరు ఆరు
లక్షల మూడువేల ఐదువందల ఏబదిమంది. 33అయితే యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు లేవీయులు ఇశ్రా యేలీయులలో తమ్మును
లెక్కించుకొనలేదు. 34 అట్లు ఇశ్రాయేలీయులు యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు సమస్తమును చేసిరి. అట్లువారు తమ తమ వంశముల
చొప్పునను తమ తమ పితరుల కుటుంబముల చొప్పునను ప్రతివాడు తన తన ధ్వజమునుబట్టి దిగుచు సాగుచునుండిరి.

**Numbers 2**: ***The order of the tribes in their tents*** 2:1 And the LORD spake unto Moses and unto Aaron,
saying, 2:2 Every man of the children of Israel shall pitch by his own standard, with the ensign of their father's house: far off
about the tabernacle of the congregation shall they pitch. 2:3 And on the east side toward the rising of the sun shall they of the
standard of the camp of Judah pitch throughout their armies: and Nahshon the son of Amminadab *shall be* captain of the children
of Judah. 2:4 And his host, and those that were numbered of them, *were* threescore and fourteen thousand and six hundred. 2:5
And those that do pitch next unto him *shall be* the tribe of Issachar: and Nethaneel the son of Zuar *shall be* captain of the children
of Issachar. 2:6 And his host, and those that were numbered thereof, *were* fifty and four thousand and four hundred. 2:7 *Then* the

tribe of Zebulun: and Eliab the son of Helon *shall be* captain of the children of Zebulun. 2:8 And his host, and those that were numbered thereof, *were* fifty and seven thousand and four hundred. 2:9 All that were numbered in the camp of Judah *were* an hundred thousand and fourscore thousand and six thousand and four hundred, throughout their armies. These shall first set forth. 2:10 On the south side *shall be* the standard of the camp of Reuben according to their armies: and the captain of the children of Reuben *shall be* Elizur the son of Shedeur. 2:11 And his host, and those that were numbered thereof, *were* forty and six thousand and five hundred. 2:12 And those which pitch by him *shall be* the tribe of Simeon: and the captain of the children of Simeon *shall be* Shelumiel the son of Zurishaddai. 2:13 And his host, and those that were numbered of them, *were* fifty and nine thousand and three hundred. 2:14 Then the tribe of Gad: and the captain of the sons of Gad *shall be* Eliasaph the son of Reuel. 2:15 And his host, and those that were numbered of them, *were* forty and five thousand and six hundred and fifty. 2:16 All that were numbered in the camp of Reuben *were* an hundred thousand and fifty and one thousand and four hundred and fifty, throughout their armies. And they shall set forth in the second rank. 2:17 Then the tabernacle of the congregation shall set forward with the camp of the Levites in the midst of the camp: as they encamp, so shall they set forward, every man in his place by their standards. 2:18 On the west side *shall be* the standard of the camp of Ephraim according to their armies: and the captain of the sons of Ephraim *shall be* Elishama the son of Ammihud. 2:19 And his host, and those that were numbered of them, *were* forty thousand and five hundred. 2:20 And by him *shall be* the tribe of Manasseh: and the captain of the children of Manasseh *shall be* Gamaliel the son of Pedahzur. 2:21 And his host, and those that were numbered of them, *were* thirty and two thousand and two hundred. 2:22 Then the tribe of Benjamin: and the captain of the sons of Benjamin *shall be* Abidan the son of Gideoni. 2:23 And his host, and those that were numbered of them, *were* thirty and five thousand and four hundred. 2:24 All that were numbered of the camp of Ephraim *were* an hundred thousand and eight thousand and an hundred, throughout their armies. And they shall go forward in the third rank. 2:25 The standard of the camp of Dan *shall be* on the north side by their armies: and the captain of the children of Dan *shall be* Ahiezer the son of Ammishaddai. 2:26 And his host, and those that were numbered of them, *were* threescore and two thousand and seven hundred. 2:27 And those that encamp by him *shall be* the tribe of Asher: and the captain of the children of Asher *shall be* Pagiel the son of Ocran. 2:28 And his host, and those that were numbered of them, *were* forty and one thousand and five hundred. 2:29 Then the tribe of Naphtali: and the captain of the children of Naphtali *shall be* Ahira the son of Enan. 2:30 And his host, and those that were numbered of them, *were* fifty and three thousand and four hundred. 2:31 All they that were numbered in the camp of Dan *were* an hundred thousand and fifty and seven thousand and six hundred. They shall go hindmost with their standards. 2:32 These *are* those which were numbered of the children of Israel by the house of their fathers: all those that were numbered of the camps throughout their hosts *were* six hundred thousand and three thousand and five hundred and fifty. 2:33 But the Levites were not numbered among the children of Israel; as the LORD commanded Moses. 2:34 And the children of Israel did according to all that the LORD commanded Moses: so they pitched by their standards, and so they set forward, every one after their families, according to the house of their fathers.